# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 11-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:66 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## సరిహద్దుల వైపు కదులుతున్న పాక్ సైన్యం

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.

# ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్..

- శనివారం సాయంత్రం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘన
- గత కొన్ని గంటలుగా పలుమార్లు ఒప్పందానికి తూట్లు పొడిచిన పాకిస్థాన్
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తీవ్ర ప్రకటన
- భారత సాయుధ బలగాలు తగిన రీతిలో స్పందిస్తున్నాయని వెల్లడి
- భారత్‌పై ఉగ్ర దాడులను యుద్ధంగా పరిగణిస్తాం
- మన షరతుల ప్రకారమే విరమణ ఉండాలన్న మోదీ
- ఆ తర్వాత 4 గంటలకే పాక్ సైన్యం ఉల్లంఘన

9

**- ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని పాక్‌కు భారత్ పిలుపు**



న్యూఢిల్లీ, మే 10: కొన్ని గంటల్లోనే.. పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. శ్రీనగర్‌లో భారీ పేలుళ్లు వినిపిస్తున్నాయి. ఉధంపూర్, బారాముల్లా, ఆర్ఎస్ పుర తదితర సెక్టార్లలోని భారత సైనిక పోస్టులపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది! శ్రీనగర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, ఉధంపూర్, బార్మర్ తదితర ప్రాంతాల్లో యథావిధిగా చిమ్మ చీకట్లు నెలకొన్నాయి! పంజాబ్ గురుద్వారా సమీపంలో పేలుళ్లు! ఆర్ఎస్ పురలో పాక్ కాల్పులకు బీఎస్ఎఫ్ ఎస్సై ఇంతియాజ్ వీర మరణం పొందారు. పాక్ నిరంతరాయంగా ప్రయోగిస్తున్న డ్రోన్లను భారత్ అడ్డుకుని పేల్చేస్తుండడంతో ఇరు దేశాల సరిహద్దుల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవిస్తున్నాయి. అక్కడి ప్రజల సంతోషం కొన్ని గంటలపాటు కూడా నిలవలేదు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్న ఊరట వారికి దక్కలేదు. నిజానికి, మూడు రోజులపాటు భారత్, పాకిస్థాన్ మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు శనివారం సాయంత్రం తాత్కాలికంగా తెరపడింది. రాత్రంతా చర్చలు జరిపామని, ఇరు దేశాలూ తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఆ తర్వాత కొద్ది సేపటికే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈషాక్ దార్ స్పందించారు. తక్షణమే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్ అంగీకరించాయని ప్రకటించారు.

# శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుడు శబ్దాలు...

- శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45కు రెండు భారీ పేలుళ్లు
- అవంతిపురా వద్ద ఐదుసార్లు పేలుడు శబ్దాలు, దాల్ సరస్సులో క్షిపణి తరహా వస్తువు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం, ఇళ్లకే పరిమితం కావాలని అధికారుల హెచ్చరిక



9

# సజావుగా ఛార్ ధామ్ యాత్ర...

- ఇప్పటివరకు 4 లక్షల మందికి చార్‌ధామ్ దర్శనం: సీఎం ధామి వెల్లడి
- వదంతులు నమ్మొద్దని చార్‌ధామ్ యాత్రికులకు సీఎం సూచన
- భక్తులకు తమ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని స్పష్టీకరణ



9



9

## ఉగ్రవాదంపై రాజీలేని వైఖరి కొనసాగుతుంది

- భారత్, పాకిస్థాన్ మధ్య అన్ని సైనిక క్షేత్రాల్లో కాల్పుల విరమణ
- ఇరు దేశాల డీజీఎంఓల సంప్రదింపుల అనంతరం ఒప్పందం
- సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనలు
- మే 12న తదుపరి విడత సైనిక అధికారుల చర్చలు

మే10,(నిజం చెపుతాం) భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలు చల్లారాయి. ఇరు దేశాల సైనిక దళాల మధ్య భూమి, గాలి, సముద్ర మార్గాలన్నింటిలోనూ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారుల మధ్య జరిగిన సంభాషణ అనంతరం ఈ కీలక నిర్ణయం తీసుకున్నారుఈ ఒప్పందం సాయంత్రం 5 గంటల నుంచి తక్షణమే అమల్లోకి వచ్చింది.

# హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం...

**- భాగ్యనగరంలో ప్రపంచ సుందరి పోటీల కోలాహలం**



- 110 దేశాల అందగత్తెల రాక
- గచ్చిబౌలిలో అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

హైదరాబాద్,మే10,(నిజం చెపుతాం) హైదరాబాద్ మహానగరం ప్రతిష్ఠాత్మక 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు వేదికైంది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ అందాల పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వసుందరి కిరీటం దక్కించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా 110కి పైగా దేశాల నుంచి వచ్చిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మన దేశం తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగింది. 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతాలాపనతో పోటీలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా 250 మంది కళాకారులు ప్రదర్శించిన పేరిణి నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. పరిచయ కార్యక్రమంలో భాగంగా వివిధ దేశాల నుంచి వచ్చిన పోటీదారులు తమ తమ విభిన్న వస్త్రధారణలతో ర్యాంప్‌పై హొయలొలికించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

- టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దంటూ మీడియాకు కేంద్రం సూచన
- మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని వెల్లడి
- ఈ మేరకు అడ్వైజరీ జారీ చేసిన ప్రభుత్వం

9



## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్,మే10,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజలకు చల్లటి కబురు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది.

# హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం...

**- జంట నగరాల్లో టపాసుల మోతపై నిషేధాజ్ఞలు**

- శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై ఆంక్షలు
- డ్రోన్లు ఎగరేయొద్దు, టపాసులు కాల్చవద్దని పోలీసుల హెచ్చరిక
- భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తూ పోలీసులు కీలక నిర్ణయాలు
- సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్లు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ
- ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం

9



హైదరాబాద్,మే10,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తూ పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని నిషేధించగా, జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో బాణసంచా కాల్చడంపై ఆంక్షలు విధించారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో 138 విమానాల రద్దు



9

- భారత్-పాకిస్థాన్ మధ్య అంతకంతకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు
- ముందు జాగ్రత్త చర్యగా విమానాలను రద్దు చేసిన అధికారులు
- సరిహద్దుల్లో కొనసాగుతున్న పాక్ కవ్వింపు చర్యలు

న్యూఢిల్లీ,మే10,(నిజం చెపుతాం) భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయం 138 విమానాలను రద్దు చేసింది. ఎయిర్‌పోర్టు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను పేల్చివేసింది.

# ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కరువు...**
**- ఉపాధి హామీ పథకం కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎలిమినేటి హుస్సేన్,మొగిల్ల వెంగలయ్య**

డిండి మే 10, నిజంచెపుతాం :డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శనివారం కలిశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం దేవరకొండ నియోజకవర్గం%శ్రీ% అధ్యక్ష,కార్యదర్శులు ఎలిమినేటి హుస్సేన్,మొగిల్ల వెంగలయ్య మాట్లాడుతూ...మూడు నెలల నుండి కూలీలకు వేతనాలు రావడం లేదని,పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీలు నానా అవస్థలు పడుతున్నారనీ అన్నారు.పని ప్రదేశాలలో మంచినీరు టెంట్ సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలకు పారా, గడ్డపార,తట్ట పనిముట్లు ఇవ్వాలని,పని దినాలు 200 రోజులు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా



రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని, ఉపాధి కూలీలకు పెండింగ్ కూలిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ గిరిజన సమాఖ్య నాయకులు రామావత్ దేవిలాల్, ఉపాధి హామీ కూలీలు కడారి వెంకటయ్య,జంతుక బాలయ్య,శ్రీపతి నిరంజన్, ఎలిమినేటి వెంకులు,బాల రాములమ్మ, సోమిడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుర్కా కాశ సమస్యలను పరిష్కరించండి

**- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి**
**- తుర్గ కాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడే సాబ్**

సంస్థాన్ నారాయణపురం,మే10,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం తుర్క కాశ కార్మికులను ప్రభుత్వం ఆదుకొని వారి సమస్యలను ప్రభుత్వం నెరవేర్చే విధంగా రాబోయే రోజుల్లో చట్టసభల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గొంతు గట్టిగా వినిపించి కార్మికులకు అండగా నిలబడాలని మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేసారు తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్.ఈ కార్యక్రమంలో కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం,మే10,(నిజం చెపుతాం):మునుగోడు మండలం కోతులారం గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కేదారేశ్వర స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఐలయ్య యాదవ్ తో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డీసీసీ కార్యదర్శి నోముల మాధవరెడ్డి,డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్,నెట్టు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలి





**- మాల మహానాడు మండల అధ్యక్షులు జువ్వి నరసింహ**

చౌటుప్పల్,మే10 (నిజం చెపుతాం):పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలని మాల మహానాడు చౌటుప్పల్ మండల అధ్యక్షులు జువ్వి నరసింహ కోరారు. మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 73వ జయంతిని శనివారం చౌటుప్పల్ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ జీవితాంతం మాలల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత పీవీ రావు అని కొనియాడారు. రాజ్యాంగ విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే పివి రావు నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు.మాలల కోసం పీవీ రావు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సంగం నర్సింగరావు, నాయకులు జువ్వి రఘుపతి,కట్ట శంకరయ్య,గోలి స్వామి,నామ బాలరాజు,జువ్వి శివ,వల్లబోతు భాస్కర్, సుంకరి హరినాథ్,మనే కుమారస్వామి,నామ సురేష్,ఈసం మహేష్, అనిమల్ల యాదయ్య,కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి దారుణం

**- తెలంగాణా స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు డిండి మండల శాఖ నిరసన**

డిండి మే 10,నిజం చెపుతాం:ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నగరంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి దారుణమని తెలంగాణా స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు డిండి మండల శాఖ ఆధ్వర్యములో నిరసన వ్యక్తము చెయ్యడము జరిగింది. పోలీసుల దాడిని ఖండిస్తూ నేడు మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిండి మండల జర్నలిస్టులు మాట్లాడుతూ...పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు జర్నలిస్ట్ లపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని,అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని,ఎలాంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడులు చేయడం,రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛా



ప్రకటనపై దాడి చేయడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్ప పత్రికలు,పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం దారుణ చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డిండి మండల శాఖ బల్మూరి సైదులు, దర్శనం విష్ణు, జహంగీర్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ ఖయ్యూమ్, కటికర్ల లింగం, ఐలేష్ చారి, మల్లేష్, మూడవత్ పర్వతలు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్షపతి కుటుంబానికి పరామర్శ...

**- మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం**
**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి**

మోటకొండూరు:మే10(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని చామపూర్ గ్రామనికి చెందిన బైరపక భిక్షపతి మరణించారు. ఇట్టి విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి శనివారం రోజు భిక్షపతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ



నాయకులు వల్లల నవీన్ కుమార్ యాదవ్,గంగపురం శ్రీశైలం,రామచందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య...

తుర్కపల్లి, మే 10(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ధర్మారం కర్వల్ గడ్డ నుండి బిల్యా నాయక్ తండ వరకు బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.గిరిజన ప్రాంత వాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషం వ్యక్తం చేసారు.. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అని అడిగిన ఎమ్మెల్యే కు మహిళలు బియ్యం వస్తున్నాయి.చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,మాజి ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్,ఓబీసీ జిల్లా కాలేజీ ఆర్డినేటర్



దేవరుప్పల అయిలయ్య, గడ్డమిది నిఖిల్ గౌడ్, రాజారామ్ నాయక్, బోత్త రాములు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లిలక్ష్మినరసింహస్వామికళ్యాణ మహోత్సవానికి విశ్వ బ్రాహ్మణ సోదరులకు అహ్వానం

నేరేడుచర్ల, మే 10 నిజం చెపుతాం న్యూస్: మట్టపల్లి విశ్వబ్రాహ్మణ సత్రంలో ఈనెల 12న ఉదయం 8గంటలకు విశ్వకర్మ గాయత్రి మాత పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విశ్వ బ్రాహ్మణ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని ఆ సత్రం అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, ప్రధాన కార్యదర్శి తునికిపాటి జగన్నాథ చారీ, కోశాధికారి కొండా త్రయంబకాచారీలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాలతో పాటు జిల్లాలోని విశ్వబ్రాహణ సోదర, సోదరీమణులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# నేరేడుచర్ల విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల, మే 10నిజం చెపుతాం న్యూస్: విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కోరారు. శనివారం పాఠశాలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధిక సంఖ్యలో -హాజరై పాఠ్యంశాలు, కార్యకలాపాల అభ్యసనకై సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు క్రీడలు, యోగా, ధ్యానం, చెస్, క్యారమ్, చేతిర్రాత, సాంస్కృతిక అంశాలు, వాటిలో మెలకువులను బోధిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య శిక్షకులు పీడీ యాదగిరి, ఉపాధ్యాయులు సైదులు, వెంకటేశ్వర్లు,



బాలు, లాల్సాహెబ్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన పోలీస్ ఎస్.ఐ. రవీందర్ నాయక్

నేరేడుచర్ల మే, 10(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ ను ఎస్ఐ రవీందర్ నాయక్ అభినందించారు.ఈకార్యక్రమంలో అలక సైదిరెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్,కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను, బిక్షం, సందీప్, నాగరాజు, సైదులు



నాయుడు,యాదవసురేష్,చారి,ధనుష్,ఉదయ్,చందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

కోదాడ, మే 10 ( నిజం చెపుతాం) కోదాడ మండలం యర్రవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ధూళ్ళగుట్ట బాల ఉగ్రనరసింహ స్వామి వారి ఉత్సవాల సందర్భంగా శనివారం క్షేత్రం నందు ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వేడుకలకు గాను ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ సుముహూర్తాన స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా



నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణానికి దేవాలయ కమిటీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం చేతుల మీదుగా స్వామివారికి కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు తదితరులు భక్తులు పాల్గొన్నారు

# పేదల పెన్నిధి భూక్య జంపన్న...





ఏటూరునాగారం(ములుగు ) మే10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో డాక్టర్ పి.ప్రశాంత్ నేతృత్వంలో డాక్టర్ల బృందం డా,తిరుపతి రావు అప్టికల్ ఆఫీసర్, నవీన్ ఫార్మసిస్ట్,,మౌనిక ఏ ఎన్ ఎమ్ చే శనివారం రోజున ములుగు మండలం బరిగలాని పల్లి లో ఉచితవైద్యశిబిరంనిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాలఅనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్న కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోభూక్య జంపన్న తో పాటు మేపా ములుగు జిల్లా అధ్యక్షులు విరబోయిన రాజేందర్ ,విక్రమ్ యాదవ్,మట్టేవాడ రాజు ,డాంగి సురేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది కి విజయవంతంగా ముగిసిన రెండు రోజుల శిక్షణ తరగతులు





భద్రాద్రి కొత్తగూడ జిల్లా ప్రతినిధి మే 10(నిజం న్యూస్) 108 సిబ్బంది కి రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించామని సంస్థ ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులను నేషనల్ ఇన్స్ట్రక్టర్ లు ప్రమోద్,పార్వతి ఆధ్వర్యంలో జరిగాయాని వారు తెలిపారు. ఈ శిక్షణ లో భాగంగ ఈ ఎం టి లకు పలు ఎమర్జెన్సీ కేసు ల పై నైపుణ్య మెలకువల నేర్పించారు. అలాగే 108 పైలట్లకు కేఎంపిఎల్ పై, మరియు వెహికల్స్ మెయింటెనెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బత్తిని మహేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ఎగ్జిక్యూటివ్ల మరియు ఈఎంటిలు పైలెట్లు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వలస కూలి మృతి



చౌటుప్పల్,మే10 (నిజం చెవుతాం): చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామంలోని మీనాక్షి ఆగ్రో కంపెనీ క్వాటర్స్ లో నివాసముండే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సురేష్ బహదూర్(64) అను వలస కూలి గుండె పోటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ జి. మన్మధకుమార్తెలిపి వివరాల ప్రకారం మీనాక్షి ఆగ్రో కంపెనీ క్వార్టర్స్ లో నివాసముండే సురేష్ బహదూర్ సంవత్సరం క్రితం పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామానికి వచ్చి అక్కడ సాయి మెటల్ కంపెనీ నందు కూలీ పనులు చేసేవాడు.అయితే గత 15 రోజుల క్రితం తన సొంతూరు వెళ్లి భార్యా పిల్లలను చూసి తిరిగి తేదీ4న చౌటుప్పల్ కి వచ్చి మీనాక్షి ఆగ్రో కంపెనీ నందు కూలి పనులు చేస్తూ కంపెనీ క్వార్టర్స్ లోనే ఉన్నాడు.రెండు రోజులు డ్యూటీ చేసిన తర్వాత అతనికి ఆరోగ్యం సరిగా లేక రూమ్ లోనే ఉంటున్నాడు.తేదీ10న తెల్లవారుజామున 3:00 గంటల సమయంలో సురేష్ బహదూర్ ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంది అని హాస్పిటల్ కి తీసుకెళుతుండగా మార్గమధ్యలో గుండె పోటుతో చనిపోయినాడు.ఈ సంఘటన పై మృతునికి వరుసకు కొడుకయిన రవి కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుడు శబ్దాలు: ఆర్మీ అధికారులు

జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ మరోసారి భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఈరోజు ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు పెద్ద పేలుడు శబ్దాలు వినిపించాయని, దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని పలు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు.శ్రీనగర్ విమానాశ్రయ పరిసరాల్లో ఈ పేలుళ్లు

# మహబూబాబాద్ సబ్ డివిజన్‌లో రౌడీ షీట్ల తొలగింపు మేళ

**- 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ఎత్తివేత.**
**- మార్పు కోసమే ఈ ప్రయత్నం.**
**- మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10, (నిజం చెబుతా%శీ% న్యూస్)మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగి ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు ప్రకటించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన వున్నవారిపై రౌడీ షీట్ల తొలగించవు మేళా మహబూబాబాద్ తోన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గోకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న రౌడీ షీటర్లను గుర్తించి వారిపై రౌడీ షీట్ తొలగించేందుకుగాను జిల్లా పరిధిలో రౌడీషీట్ల తోలగింపు మేళాను ఏర్పాటు చేశారు .అధికారులు నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్ల తొలగించడం జరిగింది.దీని కోసం పరిధిలోని రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారు . ఈ జాబితాను అనుసరించి సత్ప్రవర్తన కలిగిన వారిపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , రౌడీ షీట్ తొలగింపు మేళా నిర్వహించారు. ఈ మేళాను ఉద్దేశించి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారిపై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు.సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు.ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని , అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు .ఇక గత కొద్దికాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు . అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఆధే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు.ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక, పాల్గొన్నారు.

# ఎన్‌సిసి శిబిరంలో డఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- శిక్షణలో అద్భుతంగా రాణించినా 33 విద్యార్థులు**
**- విద్యార్థులకు అభినందించిన పాఠశాల కరస్పాండెంట్**
**- క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సీ సీ**
**- డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 10(నిజం న్యూస్)క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సీ సీ అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. వరంగల్ గ్రీన్ వుడ్ హై స్కూల్ హసన్ పర్తి లో మే 1 నుంచి 10 వరకు ఏర్పాటు చేసిన 10తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ టి సి- 1 ఎన్సీసీ శిక్షణా శిబిరంలో జేడీ %-% 19, జే డబ్ల్యూ %-% 14 మొత్తం 33 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడమే కాక, శిక్షణలోనూ అద్భుతంగా రాణించారు.ఈ క్యాంప్‌లో విద్యార్థిని బీ. వర్షిత రెండు విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ఉత్తమ డ్రిల్ మరియు ఉత్తమ ప్రదర్శకురాలి అవార్డులను పొంది డఫోడిల్స్ పాఠశాల ప్రతిభను చాటి చెప్పారు ఈ సందర్భంగా శనివారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలిపి విద్యార్థులకు ప్రోత్సహించి అభినందన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ...నేడు విద్యార్థులు పుస్తకాలకే పరిమితమవకుండా సమాజంలో బాధ్యతాయుతంగా, నాయకత్వంతో కూడిన పౌరులుగా ఎదగాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఎన్ సి సి ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది. కేవలం విద్యకే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి ఎన్సీసీ బలమైన ఆధారంగా నిలుస్తోంది.ఎన్సీసీ ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి,నాయకత్వ లక్షణాలు సామాజిక సేవా భావన,శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జల సాధన కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

**- సీతారామ ప్రాజెక్ట్ పై న్యాయ పోరాటం చేస్తాం.**
**- గోదావరి జల సాధన సమితి (సీతారామ ప్రాజెక్ట్ న్యాయ పోరాట కమిటీ) ఆవిర్భావ సభలో వెల్లడి.**


గార్ల మే 10, నిజం న్యూస్,:- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఉమ్మడి సరిహద్దు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల బీడు భూములకు గోదావరి జలాలు సాధించేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల వెల్లడించారు. శనివారం నాడు గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ హాల్ లో ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల అధ్యక్షతన గోదావరి జల సాధన సమితి (సీతారామ ప్రాజెక్ట్ న్యాయ పోరాట కమిటీ) ఆవిర్భావ సదస్సు జరిగింది. ఈ ఆవిర్భావ సదస్సులో విశ్వ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు అందించడంలో ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఏజెన్సీ ప్రజల సాగు త్రాగునీటి అవసరాలు తీరుతాయని ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రజలు ఎంతో విశ్వాసంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత 2016లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోళ్ళపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగు నీరు అందిస్తామని వాగ్దానం చేశారన్నారు. ఆ తర్వాత కొందరి రాజకీయ అవసరాల కోసం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ బలి పశువుగా మారిందని విశ్వ ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు గోదావరి జల సాధన కోసమే గోదావరి జలసాధన సమితి ఏర్పాటు చేసిన్నట్లు ఆయన వెల్లడించారు. చైర్మన్ తో పాటు కన్వీనర్ గా టిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ ను కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్స్ కన్వీనర్స్ కో కన్వీనర్స్, తోబాటు కమిటీ, మీడియా



కమిటీ కమిటీని వేసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మూడు జిల్లాల పరిధిలో, మండల జిల్లా స్థాయి కమిటీలు వేసి జలసాధన కోసం పోరాటం చేయాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీల బాధ్యులు ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి...

మచిలీపట్నం,మే 10,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.పాకిస్థాన్ పై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పూర్తిగా విజయవంతం కావాలని కోరుతూ బిజెపి,వి.హెచ్.పి.నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక గొడుగుపేటలోని శ్రీ శాంతా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని కోరుతూ బిజెపి,వి.హెచ్.పి.నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థానం బయట పాకిస్థాన్ కు,తీవ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం వీరు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి పాకిస్థాన్ మనపై విషం కక్కుతూనే ఉందని విమర్శించారు.ఎన్నోసార్లు ఉగ్రదాడులు చేసి తన నైజాన్ని చాటిందని ధ్వజమెత్తారు.ఇప్పుడు కూడా కాశ్మీర్ యాత్రికులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి న ఉగ్రవాదులు అమాయకులను క్రూరంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత పాశవిక దాడి గా దీనిని పేర్కొన్నారు.హిందూ మహిళల సిందూరాన్ని తుడిచారని,దీనికి ధీటుగా ఆపరేషన్ సింధూర%శీ% పేరుతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఉగ్ర వ్యతిరేక చర్యలు సమర్ధనీయమని అన్నారు.ఇప్పటికే మన దేశ సైనికులు సమర్ధంగా దాడులు చేస్తూ పాకిస్థాన్ కు చుక్కలు చూపిస్తోందని గుర్తుచేశారు.పాకిస్థాన్ కు సహకరిస్తున్న తుర్కియేకు కూడా మనదేశం తగిన గుణపాఠం నేర్పి తీరాల్సిందే నని డిమాండ్ చేశారు.ఆ దేశంలో వచ్చిన భూకంపానికి టర్కీ ఎంతో నష్టపోయిందని,అటువంటి సమయంలో భారత దేశం ఎంతో సహకారం అందించిందని అన్నారు.కనీసం ఆ కృతజ్ఞత లేకుండా పాకిస్థాన్ కి సహాయపడుతుందని ధ్వజమెత్తారు.పాకిస్థాన్ తో పాటు తుర్కయేకు గట్టి బుద్ధి చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నీ కోరారు.ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర



మూర్తి, హిమశేఖర్,సూరిసెట్టి హరికృష్ణ,వన్నె దుర్గా ప్రసాద్,విన్నకోట సుబ్బారావు,అడవి శ్రీనివాస్,మల్లేశ్వర రావు,విశ్వహిందూ పరిషత్ నాయకులు వర్రే రాజశేఖర్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్‌కు ఘననివాళి...

**- ఎంపీ సానా సతీష్**

కాకినాడ, మే 10 (నిజం ప్రతినిధి):భారత్–పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిలో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం, కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ కి ఎంపీ సానా సతీష్ బాబు గారి కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ గారి అనుచరులు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం మరిచిపోలేని ఘట్టమని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. మురళి నాయక్ త్యాగానికి పుష్పాంజలి సమర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన సాహసం మరియు వీరత్వాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ. మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,న్యూటన్ ఆనంద్,గింజాల శ్రీనివాస్,చింతపల్లి అర్జున్,బండి నరేంద్ర, ముత్యాల అనిల్, యాళ్ల చక్రవర్తి, బర్ల శ్రీనివాస్, సూరిబాబు,కళ్యాణి రమేష్, రవి, నాని వాసు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన అక్కెనపెల్లి భాస్కర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 10, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల సుభాష్ నగర్ కి చెందిన భవన నిర్మాణ కార్మికుడు (కూలి) వెంగల నవీన్ అనే వ్యక్తి కూలి నాలి చేసుకుంటేనే పూట గడవని పరిస్థితి రెండు కిడ్నీలు, లివర్ చెడిపోయి ధీన స్థితిలో ఉన్నాడు.ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి భాస్కర్, ధాతల సహాయం కోరి వారి నుండి వచ్చిన 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది. సహాయం చేసిన దాతలు: దువ్వల బాబు, వట్టిమల్ల దేవ, ఎగుమామిడి కృష్ణారెడ్డి, ఇమ్మడిశెట్టి సాయి, నరేష్, మహేష్, గణేష్ వెన్నెల, రమేష్, రవీందర్, జగదీశ్, నాగరాజ్, అక్కెనపెల్లి భాస్కర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నవీన్ కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మజూరు చేసి బాదిత నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇవ్వడానికి ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నవీన్ కుటుంబానికి సహాయం చేయగలరు కొరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కెనపెల్లి భాస్కర్, వెంగల శ్రీనివాస్, చిలుక నర్సింలు, నవీన్, సరిత, అక్షయ, ఐశ్వర్య, వైశాలి లు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ధరలు నియంత్రణ చర్యలు

కాకినాడ, మే 10 (నిజం ప్రతినిధి): శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ధరల నియంత్రణ పై జిల్లాలో గల పప్పు దినుసుల వర్తకులు, కిరాణా మర్చంట్ అసోసియేషన్, బియ్యం వ్యాపారస్తులు హెూల్సేల్ రిటైల్ వర్తకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్స్ మరియు పౌరసరఫరా సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశమునకు జిల్లాలో గల నిత్యవసర వస్తువుల సంబంధించిన వ్యాపారస్తులందరూ కూడా హాజరై ఉన్నారు.భారతదేశ ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టుటకు దిశా నిర్దేశం చేసి ఉన్నారని ప్రతిరోజు అన్ని నిత్యవసర వస్తువుల ధరలపై పర్యవేక్షణ చేయుచున్నారని ఇందు విషయమై జిల్లాలో ప్రైస్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి ఉన్నామని తెలిపారు. ఈరోజు ఉన్న ధరలు గత వారం ఉన్న ధరలను మరియు నెల క్రిందట అదే విధంగా సంవత్సరం కిందట ఉన్న ధరలను అన్ని కూడా కులా కుశంగా మీటింగ్లో చర్చించడం జరిగినది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఎప్పటికప్పుడు ధరలను అదుపులో పెట్టుటకు సూచనలు ఇచ్చు చున్నారని రాష్ట్ర కమిషనర్ గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు తెలియజేశారని జిల్లా పౌర సరఫరా అధికారి ఆర్ సత్యనారాయణ రాజు తెలియజేశారు. కాకినాడ జిల్లాలో గల ప్రజలు ధరల విషయంలో ఏ విధమైన ఇబ్బంది పడకుండా ప్రతి వ్యాపారస్తులు నిత్యాసంస్థలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని జిల్లా పౌర సరఫరా అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలియజేశారు.



## రాజన్న గోశాలకు 45 ట్రాక్టర్ల వరిగడ్డి వితరణ



**- భక్తి భావం చాటుకున్న పెద్దపల్లి జిల్లా రైతులు=**
**- గోశాలకు 45 ట్రాక్టర్ల వరిగడ్డి ని అందజేత**
**- జానకిరామ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్,పెద్దపెల్లి జిల్లా**

వేములవాడ, మే 10, (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడికి చెందిన గోశాలకు పెద్దపెల్లి జిల్లాకు చెందిన జానకిరామ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు భక్తి భావం చాటుకున్నారు..వేములవాడ రాజన్న గోశాలకు రైతులు గడ్డి వితరణ చేశారు. శనివారం రాజన్న ఆలయానికి సంబంధించిన తిప్పాపురంలోని గోషాలకు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కునుకుల రాముని పల్లె మారుతి నగర్ కు చెందిన జానకి రామ్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారు 45 ట్రాక్టర్ల వరిగడ్డిని భక్తి భావంతో గోశాల ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ కు అందజేశారు.

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు





**- లారీల సరఫరా ఆలస్యం వలన ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత**
**- ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి, మండలాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ**

చందుర్తి మే 10(నిజం న్యూస్):కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రం, మూడపల్లి, మర్రిగడ్డ, మల్యాల, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

**రైతులు ఆందోళన చెందవద్దు...**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1478 రోజులుగా పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం...



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ,మే 10, (నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1478 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా రాగంపేట మహేష్ పద్మ దంపతులు, ఈశ్వరగారి రాజమణి కాశినాథ శర్మ దంపతులు, సిరిసిల్ల వాస్తవ్యులు మెరుగు స్రవంతి సతీష్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప సంపత్ స్వప్న దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పాల్గొన్నారు.

# కెటిఆర్ సేన అధ్యక్షునిగా భాస్కర్ గౌడ్...

**- నియామక పత్రం అంధించిన కెటిఆర్ సేన రాష్ట అధ్యక్షుడు మెంగని మనోహర్:**

తంగళ్లపల్లి, మే 10, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం పద్మనగర్ రామ చిలుక బ్యాంకెట్ హాల్ లో కెటిఆర్ సేన సమావేశంలో నందగిరి భాస్కర్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కెటిఆర్ సేన రాష్ట అధ్యక్షుడు మెంగని మనోహర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి చేసేది ప్రజా పాలన కాదు ప్రజలను ముంచే పాలన ప్రజలను వంచిచే పాలన అని 6 గ్యారెంటిలా పేరుతో 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన పాలన అని ధుయాబట్టారు కెసిఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న రాష్ట్రాన్ని నేడు కాంగ్రెస్ పాలనలో కుక్కలు చింపిన విస్తారాకుగా చేశారన్నారు.16నెలల పాలనలోనే రేవంత్ కాంగ్రెస్ సర్కారు పాలన పూర్తిగా విఫలం అయిందని, ఒక ముఖ్య మంత్రి స్థాయిలో ఉండి దివాలాకోరు మాటలతో తెలంగాణ రాష్ట స్థాయిని దిగజారేలా మాట్లాడే విధానం సరికాదని తెలంగాణ రాష్ట వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పైన యుద్దం చేస్తామన్నారు. నూతనంగా తంగళ్ళపల్లి కెటిఆర్ సేన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, సిరిసిల్లా జిల్లా వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేస్తూ పని చేస్తాం అని, గ్రామ స్థాయి నుండి యువకులను, నీరుద్యోగులను చైతన్య పరుస్తూ, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. త్వరలోనే అన్నీ గ్రామాలలో కెటిఆర్ సేన కమిటీలు ఏర్పాటు చేస్తూ మల్లోక్కసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే దాకా ప్రజలతో మమేకం అవుతూ పని చేస్తాం అన్నారు. నూతనంగా ఎన్నుకో బడ్డ కెటిఆర్ సేన మండల ఉపాద్యక్షులు మామిడాల విజయ్, రేగుల రాజు, ప్రధాన కార్యదర్శి తౌటి శివ కృష్ణ తంగళ్ళపల్లి మండల ఇంచార్జ్ మామిడాల ఉమా శంకర్, ప్రచార కార్యదర్శి గడ్డం అజయ్, సోషల్ మీడియా అద్యక్షుడు పిట్ల విన్నూ బాబు, రాష్ట అద్యక్షుడు మేంగని మనోహర్ అను వారికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్లా ప్యాక్స్ ఛైర్మన్ బండి దేవాదాసు, నేరెళ్ళ ప్యాక్స్ ఛైర్మెన్ కోడూరి భాస్కర్, తాజా మాజీ ఎంపీపీ పడిగెల మానస రాజు, సిరిసిల్లా ప్యాక్స్ వైస్ ఛైర్మెన్ ఎగుమామిడి రమణా రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాజీ ఎంపీపీ పూసపెల్లి సరస్వతి మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అద్యక్షురాలు మోర నిర్మల, మాజీ మండల అద్యక్షుడు అంకారపు రవీందర్, తెలంగాణ మండల జాగృతి అద్యక్షుడు కందుకూరి రామా గౌడ్, తంగళ్ళపల్లి గ్రామ శాఖ అద్యక్షుడు బండి జగన్, కెటిఆర్ సేన నాయకులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు సురేష్ గుప్తా జన్మదిన వేడుకలు



మాడ్గుల మే 10(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి సురేష్ గుప్తా జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన మాడ్గుల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రేవంత్ మిత్రమండలి అ%జూ%ధ్యక్షుడు జింకల భాస్కర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లను పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఎమ్మె బీరయ్య,ఎమ్మె శ్రీనివాస్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు అన్నేపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.హొ

## బ్రౌన్ బియర్ బేకర్స్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మే 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ లోగల నల్లగండ్ల మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "బ్రౌన్ బియర్ బేకర్స్" ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్ ను వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ విజయ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, బేకరీ యాజమానులు విజయ్ రెడ్డి మరియు విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, సతీష్, మల్లేష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో నివాళు లర్పించిన ఎమ్మెల్యే కశిరెడి



**- కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నాయకులు..హొ**

మాడ్గుల మే10(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోహకాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డిహదశదినకర్మ శనివారం మాడ్గుల వాసవి ఫంక్షన్ హాల్ లో జరగగా ఆయన చిత్ర పటానికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు కమిటీ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్,పిసిసి కార్యదర్శి మాజీ ఎంపీపీ సూదిని రామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,ఫ్యాక్స్ చైర్మన్ సూదిని పట్టాభి తిరుమలరెడ్డి, డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి, కొప్పుల జగన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ఉడతల యాదయ్య గౌడ్, పల్లె జంగయ్య గౌడ్, జల్ల రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని మనోహర్ రెడ్డి, సూదిని వేణుగోపాల్ రెడ్డి, నరసింహ,కాట్ల యాదయ్య గౌడ్,సూదిని శరత్ రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి, బొజ్జ రమేష్ రెడ్డి, అంబల్ల జంగయ్య గౌడ్,అంజయ్య గౌడ్, లింగం గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ, వెల్దండ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జయప్రకాష్,వెంకటయ్య తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విధ్యానిధికోటాను 300 నుండి కనీసం 1000కి పెంచాలని విజ్ఞప్తి

**- పెంచుతామని మభ్యపెట్టి చేతులెత్తేయడంతో విద్యార్థుల్లో వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన..**

**- విదేశీ విద్యానిధి పథకం కోట పెంచుతామని ఇచ్చిన మాట ప్రకారం అర్హుల కోటా పెంచి మాట ప్రభుత్వం నిలుపుకోవాలి**


**- పాలాస నరేందర్ అధ్యక్షులుఉమ్మడి కరీంనగర్ జిల్లాబీసీ సాధికారిత సంఘం**

వేములవాడ,మే 10,(నిజం చెపుతాం)మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యానిది పథకం ద్వార ప్రతి ఏటా 300 మంది బీసీ విద్యార్థులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఎంపిక చేయడం జరుగునని,ఎంపికైన ఒక్కొక్క బీసీ విద్యార్థికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని,ఇట్టి డబ్బును విద్యార్థులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదని,బీసీ సంక్షేమ శాఖ విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలనచేసి అర్హతలున్న విద్యార్థులను ఎంపిక చేస్తారని నరేందర్ అన్నారు.అర్హత సాధించిన విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల కొరకు రూ.50 వేలు కూడా ప్రభుత్వం అదనంగా చెల్లిస్తుందని,పూలే విద్యానిది పథకంలో రోజు రోజుకు దరఖాస్తులు ఎక్కువ కావడం,కేవలం 300 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడంతో, రాష్ట్రంలోని వివిధ బీసీ సంఘాల విజ్ఞప్తి మేరకు కోటాను పెంచుతామని పలు సందర్భాల్లో ఇటు బీసీ సంక్షేమ శాఖ అధికారులు,అటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఏ మాత్రం కోటాను పెంచకుండా యధావిధిగా 300 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడం చాల అన్యాయమని నరేందర్ అన్నారు.ఇట్టి పథకం కింద లబ్ది జరుగుతుందని విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకొని నిరాశకు లోనయ్యారని, విద్యా నిది కోటా పెరుగుతుందన్న ప్రచారం జరగడంతో,చాలా మంది విద్యార్థులు మేరిట్లో ముందుంటామన్న నమ్మకంతో కొంత మంది విదేశాల్లో పీజీ కోర్సుల్లో చేరారని,కోటా పెంచకపోవడంతో మెరిట్లో ఉన్నవారికి అవకాశాలు రాకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరాశ,నిస్పృహకు లోనౌతున్నందున,ఆందోళన చెందుతున్నందున మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యానిది పథకం కోటాను 300 నుండి కనీసం 1000 వరకు బీసీ విద్యార్థులకు అవకాశం కలిగేలాగా కోటాను పెంచాలని బీసీ సంక్షేమ శాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.



# చందానగర్‌లో ఘోర అగ్ని ప్రమాదం....

శేరిలింగంపల్లి, మే 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో సెంట్రో మాల్ మరియు ఆర్ కే కలెక్షన్స్ జరిగిన ఘోర అగ్ని ప్రమాదానికి జిహెచ్ఎంసి అధికారులు పూర్తి బాధ్యత వహించాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు సంబంధిత అధికారులకు మేము గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినాము అనుమతులేమో నివాస యోగ్యతరమైనవి తీసుకొని వ్యాపార సముదాలను ఏర్పాటు చేస్తున్నారు ఇట్టి వ్యాపార సముదాయానికి ఎలాంటి సేఫ్టీ రూల్స్ లేవు కనీసం భవనము చుట్టూ ఫైర్ ఇంజన్ తిరగడానికి స్థలం కూడా లేదు ఇవన్నీ ఏవి చూడకుండానే భారీ ఎత్తున అవినీతికి పాల్పడి జిహెచ్ఎంసి అధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు కావున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతూ భగవంతుడు చేసిన




మేలు ఎందుకంటే ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు భగవంతునికి కోటి దండాలు అదే వరుసలో ఉన్న వ్యాపార సముదాయాలను పరిశీలించి ఫైర్ సేఫ్టీ లేని మరియు భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ తిరుగలేని వ్యాపార భవనాలను వెంటనే ఎలాంటి రూల్స్ లేకుండా అనుమతులు పొందిన వాటిని వెంటనే అనుమతులు క్యాన్సల్ చేసి ప్రజల ప్రాణాలను రక్షించగలరని కోరుచున్నాను గతంలో కూడా ఈ సెంట్రో బిల్డింగ్ కాలిపోవడం జరిగింది అప్పుడు కూడా మేము ఫిర్యాదు చేసినాము ఇట్టి భవనాన్ని పూర్తిగా డిమాలేషన్ చేసి మళ్లీ కొత్తగా నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలియ పరచనము కానీ వారు ఎప్పటిలాగానే అవినీతికి పాల్పడి ఎలాంటి చర్యలు తీసుకోలేరు కానీ ఇప్పుడు ఇట్టి భవనాన్ని పూర్తిగా డిమాలిషన్ చేసి ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని కోరుచున్నాను మీ మిద్దెల మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శేరిలింగంపల్లి నియోజకవర్గం.

# లంగర్ హౌస్ శ్రీ సరస్వతీ శిశు మందిరం గీతా భవన్ లో భగవద్గీత వేసవి శిబిరం ప్రారంభం

గండిపేట్, మే 10 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గీతా భవనం లో శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత వేసవి శిబిరాన్ని శనివారం ఉదయం ప్రారంభించారు. మన సనాతన ధర్మాన్ని, భగవద్గీత మహోన్నతిని మన హిందూ సమాజానికి అందజేయాలన్న సదుద్దేశంతో ఉచిత భగవద్గీత నేర్పించే శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు భాజపా నాయకులు అల్వాల ఇంద్రసేనారెడ్డి, మజ్జి పూర్ణచంద్రావు లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ఈనెల చివరి వరకు 10 రోజులపాటు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ శ్రీనివాసరాజు స్వామి ప్రవచనాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినేసింగ్, వీరమల్ల సతీష్



యాదవ్, నాగపురి మల్లికార్జున్, కోళ్ల రాజేష్ యాదవ్, గడ్డి



కిరణ్ కుమార్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి...

**- ఫైనాన్సర్ హారో సంస్థ నిర్వాహకులు అన్య..**

మాడ్గుల మే 10 (నిజం చెపు తాం): మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఫైనాన్సర్ హారో సంస్థ నిర్వాహకులు ఓజోస్,అన్య,యషిత,అన్నారు.ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఆయన ఆధ్వర్యంలో ఫైనాన్సర్ హారో సంస్థ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పవర్ ప్రజెంటేషన్ ద్వారా మహిళలకు డబ్బు పొదుపుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు జీవనోపాధిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో కూడా యువతకు పలు రకాల శిక్షణలు ఇచ్చినట్లు వారు తెలిపారు.అనవసర ఖర్చులు పెట్టుకోకుండా డబ్బును వృధా చేయకుండా తన అవసరాలకు వినియోగించుకోవాలని మహిళలకు



సూచించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికన్ సిటిజన్లు అయ్యుండి చిన్న వయసులోనే ఫైనాన్స్ హర్ సంస్థను స్థాపించి అమెరికాలోని ప్రముఖ ప్రొఫెసర్ల సూచనలు పాటిస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న అన్య ను ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థిక అభివృద్ధిని



సాధించేందుకు పొదుపు సంఘాల ద్వారా తక్కువ ఇంట్రెస్ట్ తో రుణాలు మంజూరు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, తోట చంద్రయ్య, వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతకు సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ మే 10 ( నిజం చెబుతా%శీ% )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ రాగ రమ్య కల్చరల్ సంస్థ వ్యవస్థాపకులు రమ్య ఆధ్వర్యం మాతృ దినోత్సవం సందర్భంగా గురువులు వాళ్ళ




కూతురు కుమారుడితో కలిసి ప్రదర్శనలు ఇచ్చారు. మాధురి తన కూతుర్లతో శ్రీ విఘ్న రాజం భజే , స్వప్న ప్రవీణ్ తన కొడుకుతో భావములోన అంశాన్ని , విశ్వజ తన కూతురు తో గణేశా పుష్పాంజలి, అశ్విని తన కూతురుతో ఇట్టి ముద్దులాడి అంశాన్ని పద్మజ తన కూతుర్లతో స్వాగతం కృష్ణ, అన్నమాచార్య కీర్తన, రాజ్య లక్ష్మి తన కుమారులతో వీణ కీబోర్డ్ పై పాటలు పాడారు, బిందు తన



కుమార్తె తో, వాసంతి కొడుకుతో భక్తి పాటలను ఆలపించారు. అమ్మలందరికి రమ్య ఘనంగా సత్కరించారు.

# సి.యం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వెన్నపూసల




పాలేరు, మే10 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలోని లబ్ధిదారులకు మంత్రి శ్రీనివాస రెడ్డి సిపారసు తో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసలసీతారాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాట తప్పని, మడిమ తిప్పని అనే నినాదంతో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను సమీక్షించి, ప్రజలు అనారోగ్యానికి గురై వివిధ కారణాలవల్ల కార్పొరేటు ఆస్పత్రులలో అధిక ఫీజులు, మందుల బిల్లులు, కట్టలేని పరిస్థితిలో ఎంతోమంది తమ ప్రాణాలు కోల్పోతున్న సందర్భంలో మన రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో వారికి మెరుగైన వైద్యం అందించడానికి ఒక గొప్ప ప్రణాళిక సిద్ధం చేసి అందులో భాగంగానే బీద, మధ్యతరగతి, ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసి వారికి మంచి ఆరోగ్యాన్ని అందించాలని, వారికి కావలసిన ఆర్థిక సహాయాన్ని ఈ సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్స్ ద్వారా వారికి వైద్య పరంగా అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తూ ఈ విధంగా చెక్కుల రూపాన అందజేయడం జరిగినది. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగ స్వాములు కాగలరని వారు అన్నారు. ఈకార్యక్రమంలో బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కొర్లకుంట నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మీ నరసయ్య, మేళ్లచెర్వు నాగేశ్వరరావు, యడవల్లి సైదులు, ఈవూరి శ్రీనివాస రెడ్డి, ఆరెకట్ల గురవయ్య, గరిడేపల్లి రామారావు, జెర్రిపోతుల సత్యనారాయణ, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్న షేక్ లాల్ సాహెబ్



పాలేరు, మే 10 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అనాసాగరం గ్రామ నివాసి అయినటువంటి షేక్ లాల్ సాహెబ్ కి 22 వేల రూపాయలు నగదు చెక్కును మన తెలంగాణ రాష్ట్రం గృహ నిర్మాణ, రెవిన్యూ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు చేతులు మీదుగా చెక్కును అందించడం జరిగినది. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్న లబ్ధిదారుడు మాట్లాడుతూ, మేము ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో గాని మేము ఏనాడు ఊహించిన విధంగా ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బీద, మధ్యతరగతి, ప్రజలకు ఇలా మేలు జరుగుతుందని ఏనాడు మేము ఊహించలేదని అన్నారు. మేము అనారోగ్యంగా ఇబ్బందులు పడుతూ, ఎన్నో వేల రూపాయలు ఆస్పత్రిలో బిల్లులు రూపంగా కడుతున్న సమయంలో మన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలనుసారము నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు చేతులు మీదుగా మేము ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఈ చెక్కును తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, నేనే కాకుండా అనేకమంది ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజల యొక్క ఆరోగ్య దృష్ట్యా అనేకమంది నాతోటి ప్రజలు లబ్ధి పొందవలసిందిగా కోరుకుంటున్నాను అని షేక్ లాల్ సాహెబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్, మేళ్లచెరువు నాగేశ్వరరావు, చిలక బత్తిని వీరబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఆఫ్రికా నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్







## -తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేలూరి చిన్న ఏసు కు డాక్టర్ రేట్ పట్టా ఇవ్వడం జరిగింది.....

తల్లాడ మే 10 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం చెందినటువంటి శ్రీ తెల్లూరి చిన్న యేసు గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ ఉ మెన్స్ వింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎనుముల రుక్మిణి సారాధ్యంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా గత నాలుగు సంవత్సరాల నుండి సుదీర్ఘంగా చట్టాలపై హక్కులపై అంగనవాడి వరకు ఆశా వర్కర్లకు గ్రామ దీపికలకు కాలేజీలలో స్కూళ్లలో సమాజం పట్ల సేవ చేస్తూ ప్రభుత్వ అధికారుల చే ప్రజాప్రతినిధులచే సమాజం పట్ల పనిచేసే వారిచే గుర్తింపు పొందినటువంటి చిన్న ఏసు దాసు గారి సారధ్యంలో గవర్నమెంట్ 22 కమిటీలు మరియు సౌత్ ఆఫ్రికా నుండి డాక్టరేట్ పట్టా మన ఫౌండేషన్ ద్వారా నాకు ఎంపిక చేసినందుకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ దాసు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులుతేలూరి చిన్న ఏసు

# శ్రీమతి యనమల రుక్మిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో





అన్నదాన కార్యక్రమం....... తల్లాడ మే 10 (నిజం చెప్తా) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు రుక్మిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు పేషెంట్లకు ట్రస్ట్ ద్వారా పులిహార ప్యాకెట్లు ఇవ్వటం జరిగినది అదేవిధంగా రుక్మిణి ట్రస్ట్ ద్వారా రాబోయే రోజుల్లో వృద్ధులకు వికలాంగులకు అనాధలకు బట్టలు పంపిణీ అన్నదాన కార్యక్రమము దాతల సహాయముతో ముందుకు నడిచే విధంగా పనిచేస్తామని చెప్పడం జరిగినది అదేవిధంగా రుక్మిణి గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు సారధ్యంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ గా ప్రజల పట్ల అధికారుల పట్ల ప్రజా ప్రతినిధులు పట్ల అంగన్వాడి ఆశ వర్కర్లకు గ్రామదేవతలకు కాలేజీలలో స్కూళ్లలో అవేర్నెస్ మీటింగ్లు పెట్టొచ్చు గవర్నమెంట్ వారు గుర్తించి 22 కమిటీల్లో తీసుకోవడం జరిగినది అదేవిధంగా ఈరోజు డాక్టర్ బొడ్డపాటి దాసు సారాధ్యంలో డాక్టరేట్ పట్టా ఇచ్చినందుకు చాలా సంతోషకరంగా ఉంది అని తెలియజేస్తున్నానుహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రుక్మిణి ట్రస్ట్ ముందుకు వెళ్తాను

# ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చర్ల మే 10 (నిజం చెపుతాం) చర్ల మండలం మామిడిగూడెంకు చెందిన గిరిజన మహిళను అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడి కులం పేరుతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ ఎట్రసిటి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఇందుకు సంబంధించి ఇలా ఉన్నాయి....మామిడిగూడెం గ్రామానికి చెందిన చిడెం రాధను చర్ల కు చెందిన ఆర్ఎంపీ వైద్యులు మెడికల్ షాప్ యజమాని మంద రమేష్ గతంలో చెర్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ఆళ్లపల్లి గుండాలకు బదిలీపై వెళ్లిన ఎం.డి పాషా పై భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు సీఐ రాజు వర్మ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.వీరితోపాటు సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాల లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న గంగాల ఉమారాణిపై కూడా కేసు నమోదు అయినట్లు తెలిపారు...

# వివాహ మహోత్సవ సందర్భంగా చిరుకానుక




పాలేరు, మే10 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొనాయిగూడెం న్యూస్ మంత్రి కార్యాలయ క్యాంప్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధురి గార్ల పాలేరు నియోజకవర్గంలో మే 1వ తేదీ నుండి వివాహకులు చేసుకున్న వారికి చనిపోయిన వారికి తన వంతు సహాయంగా చనిపోయిన వారి కి పదివేల రూపాయలు పెళ్లి చేసుకునే వారికి పట్టు వస్త్రాలు ఇవ్వడానికి నిర్ణయించుకున్నరు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొనయిగూడెంలో నాలాగాటి వెంకన్న పద్మ గార్ల కనిష్ట పుత్రుడు నాగరాజు మమత వివాహ మహోత్సవ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధురి గార్ల చిరు కానుక సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కోనాయిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తురక పాపయ్య, కొమ్మినేని పుష్పావతి, మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, జంగం లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని శ్రీదేవి, కన్నా రెడ్డి, మేకల అర్జును, లింగన్నబోయినా వీరస్వామి వెంకటరెడ్డి, పగడాల సైదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ నీదికి నెల జీతం విరాళంగా ప్రకటించడం హర్షనియం

## -ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక ధన్యవాదములు
## -మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు దేశ భద్రతకు స్ఫూర్తిదాయకంగా భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినందుకు మణుగూరు మండల ప్రజల తరుపున, మండల కాంగ్రెస్ కార్యకర్తల తరుపున మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోవనగిరి శివ సైదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నాము. మన సాయుధ దళాలకు అండగా నిలుద్దాం. విజయం మన సొంతం! చేసుకుందాం జై హింద్!"

# మోపాల్: బైక్ దొంగతనంలో ఒకరి అరెస్ట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-చెడు వ్యసనాలకు బానిసై చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్, ఎస్సై యాదగిరి గౌడ్ శుక్రవారం తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద కాలనీకి చెందిన భూమిగారి నవీన్, తల్లి రాజేశ్వరితో కలిసి నివాసం ఉంటున్నాడు. దొంగతనం చేసిన బైక్ లను తరలిస్తున్న క్రమంలో మోపాల్ పోలీసులకు పట్టుబడగా, నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్ తెలిపారు.

# ఆర్మూర్: భార్యను హత్య చేసిన భర్త



ంనిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-భార్యను భర్త హత్య చేసిన ఘటన ఆర్మూర్లో జరిగింది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు.. తిరుమల కాలనీకి చెందిన ఆకుల ప్రవీణ్ (33) తన భార్య లావణ్య (28)పై అనుమానంతో శనివారం ఉదయం ఆమె గొంతు కోసి హత్య చేశాడు. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతదేహం బెడ్ షీట్లో చుట్టచుట్టి ఉన్నట్లు గుర్తించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నిజామాబాద్: ఆరె కటికలు రాజకీయాల్లో ఎదగాలి: రాష్ట్ర చైర్మన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-రాజకీయ అవకాశాలను ఒడిసి పట్టుకునేందుకుఆరె కటికలు ఐక్యం కావాలని ఆరె కటిక రాష్ట్ర ట్రస్టుచైర్మన్ గౌలికార్ నర్సింగరావు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగర ఆరె కటిక కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఆరే కటికలు వ్యూహాత్మక వైఖరితో ముందుకు సాగాలన్నారు. రాజకీయాధికారం అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. నూతన అధ్యక్షుడు జమాల్పూర్ రమేశ్ పాల్గొన్నారు.

# నిజామాబాద్: 'న్యాయం జరగకపోతే ఆందోళనకు దిగుతాం'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-తమకు న్యాయం జరగకపోతే ఆందోళనకు దిగుతామని నిజామాబాద్ బురుడు గల్లీ దళిత కళ్యాణ సమితి ప్రతినిధులు స్పష్టం చేశారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడుతూ.. బురుడు గల్లీలో ఖిల్లా రోడ్డు పక్కన ఉన్న పంచశీల జెండా గద్దె, సంఘం బోర్డును కొందరి ప్రోద్బలంతో మున్సిపల్ అధికారులు, టూ టౌన్ పోలీస్ సిబ్బంది కూల్చివేశారని ఆరోపించారు. వాటిని అక్కడే ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి కావాలన్నారు.

# గెలుపు ఓటములను సమానంగా చూడాలి

### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 10 (నిజం చెపుతాం)ఆటలోని గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించి క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనపర్చాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం రోజు పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమం మరియు ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన జిల్లా ఎస్పీని దేవాలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారికీ పూజా కార్యక్రమం నిర్వహించి ఎస్పీని సన్మానించారు. ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. సాంప్రదాయ నృత్యాలతో భక్తులను అలరించిన మహిళలను అభినందించి 2వేల నగదు బహుమానం అందజేశారు అనంతరం ఉమ్మడి



తెలుగు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ఇరుజట్ల క్రీడాకారులను కరచాలనం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని అయితే



ఆటల్లో ప్రతి ఆటగాడు తన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వెంకటేశ్వర రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, తేజ వర్ధన్,గ్రామస్తులు, గోపాల్, నీలవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, శ్యాంసుందర్, రాము, బాలగౌడ్, సోమగౌడ్, రవీందర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగారు ఇదేమి తీరు....

**- పార్టీనే నమ్ముకున్న నాయకులకు.. మొండి చెయ్యి?**
**- ఎమ్మెల్యే తీరుపై.. అసహనం.**
**- ఈతీరైతే స్థానిక ఎన్నికల్లో.. గెలుపు కష్టమే.**
**- ఎమ్మెల్యే తీరుతో పార్టీలో కలకలం.**

చర్ల మే 10( నిజం చెపుతాం)ఎమ్మెల్యే గారు ఇదేమి తీరు అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఏళ్ళుగా పార్టీని నమ్ముకున్న తమపై చిన్నచూపు చూడటం తగదని అంటున్నారు. అయితే ఇటీవల ఇందిరమ్మ డబుల్ ఇండ్ల ఎంపిక నేపథ్యంలో ఎమ్మెల్యే తమకు ఏ మాత్రం చోటు ఇవ్వకుండా ఇతర పార్టీల నుండి వచ్చి తన చుట్టు ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులను పక్కనబెట్టి పార్టీ కోసం పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు కష్టపడ్డ తమకు ప్రస్తుతం పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని అంటున్నారు. మండల పర్యటనకు వచ్చినప్పుడు సైతం తమను కనీసం పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కొందరు ఇండ్లు ఉన్నవారికే మళ్ళీ ఇండ్లు మంజూరు చేశారని కూడు గూడు లేని తమలాంటి వారి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు...

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కష్టమే?

పార్టీ కోసం నిరంతరాయంగా కష్టపడే తమను విస్మరిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఎదురీత తప్పదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గెలిపించిన కార్యకర్తలను ,ప్రజలను పక్కనబెట్టిన ఎమ్మెల్యే తనకు పార్టీకి నష్టం చేసే వారితో అంటకాగుతున్నారని ఇదికూడా పార్టీ గెలుపుపై ప్రభావం చూపే పరిస్థితి లేకపోలేదనే అభిప్రాయాలు క్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్న



వేళ పార్టీ నాయకులు కార్యకర్తలను కాపాడుకోవాలని లేనియెడల తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందంటున్నారు. మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టి సారిస్తే తప్ప ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడే అవకాశం లేదనేది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే తన పంత మార్చుకోవాలని కోరుతున్నారు...

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం...

**- పాలిటెక్నిక్ లో ల్యాండ్ సర్వే నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలి**
**- ల్యాండ్ సర్వే రాష్ట్ర మాజీ అధ్యక్షులు రవిశంకర్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 10 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ సర్వేర్ల నియామక కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంగా ముందుగా గతంలో 2004 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూ సర్వేల కొరత వెంటాడుతున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగుల కోసం ఇతర సాంకేతిక విద్య కోర్సులతోపాటు ప్రత్యేకంగా నాలుగు నెలల పాటు ల్యాండ్ సర్వే సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందని అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఐదు నుంచి పదివేల మంది నిరుద్యోగులు వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాండ్ సర్వే కోర్సులు శిక్షణ పొంది అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించినప్పటికీ ఇప్పటివరకు ల్యాండ్ సర్వే కోర్సులో శిక్షణ పొందిన ఆనాటి నిరుద్యోగులకు ల్యాండ్ సర్వేర్లుగా నియమించకపోవడం దురదృష్టకరమని అప్పటి మాజీ ల్యాండ్ సర్వే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి రవిశంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కోసం అప్పటి ప్రభుత్వం 2004లో అన్ని ప్రభుత్వ సాంకేతిక విద్య కళాశాలలో ఈ కోర్సును ప్రవేశపెట్టిందని అప్పటినుంచి దాదాపు 2012 వరకు వేలాది మంది నిరుద్యోగులు సర్వేలో శిక్షణ పొంది ఉద్యోగాల కోసం ఎదురుచూసిన సందర్భాలు ఉన్నాయని అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన జిల్లెల చిన్నారెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని ప్రస్తుతం జి. చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న సందర్భంగా ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ల్యాండ్ సర్వేలో శిక్షణ పొందిన నిరుద్యోగులకు ప్రస్తుతం భర్తీ చేస్తున్న సర్వే పోస్టులలో లైసెన్సు సర్వేర్లుగా ఎంపిక చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ల కొరత కొట్టుమిట్టాడుతుందని ఇప్పటివరకు భూముల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యలతో రైతులు సతమతమవుతున్న తరుణంలో కొలతలు చేయడానికి సర్వేర్ల నియామకం చేయకపోవడం వల్లనే ఈ సమస్య జటిలం అవుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో లైసెన్సు సర్వేర్ల నియామకం కోసం శిక్షణ ఇవ్వడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఈ దరఖాస్తులు ఈనెల 17 వరకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం లైసెన్స్ సర్వేల నియామకం కోసం చేసిన ప్రకటనలో విద్యా హారతులను ప్రకటించిందని ఇందులో లైసెన్సు సర్వేర్ గా దరఖాస్తు చేసుకోవడానికి ఇంటర్మీడియట్ లో 60 శాతం మార్కులతో గణితం ఒక అంశంగా ఉండాలని అదేవిధంగా ఐ టి ఐ సివిల్ డ్రాఫ్ట్మెన్. లేదా డిప్లమా సివిల్ ఇంజనీరింగ్. బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించి సమానమైన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు లైసెన్సు సర్వేర్ల శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. ఇందులో ఓసి అభ్యర్థులకు పదివేల రూపాయల ఫీజు చెల్లించాలని బీసీ అభ్యర్థులకు 5000 రూపాయలు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 2500 ఫీజుతో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన అన్నారు. కానీ గతంలో ల్యాండ్ సర్వే కోర్సులు పాలిటెక్నిక్ కళాశాలలో పూర్తిచేసిన నిరుద్యోగులు భూములకు సంబంధించిన లెవలింగ్. తేడో లైట్. చైన్ క్రాఫ్ట్. డంపింగ్ లెవెలింగ్. కంపస్. తదితర వాటిలో నైపుణ్యం సాధించిన ఎంతోమంది



నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. అప్పట్లో సాంకేతిక విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ల్యాండ్ సర్వే కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగులకు అప్పటి ప్రభుత్వం లైసెన్సు సర్వేర్ గా శిక్షణ పొందడానికి అవకాశం కూడా కల్పించిందని అందులో కొంతమంది లైసెన్సు సర్వేర్లుగా శిక్షణ పొంది ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మిగిలిన అనేకమంది నిరుద్యోగులు లైసెన్స్ సర్వే శిక్షణ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. అలాంటి నిరుద్యోగులకు ప్రస్తుతం ప్రభుత్వం భర్తీ చేస్తున్న లైసెన్ సర్వేర్ల శిక్షణలో అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేర్ల నియామకం కోసం లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తూ శిక్షణ ఇవ్వడానికి స్వీకరిస్తున్న దరఖాస్తులలో ఫీజు వసూలు భారీ మొత్తంలో పెంచిందని తక్షణమే పెంచిన ఫీజును తగ్గించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ల్యాండ్ సర్వే అసోసియేషన్ కె. రవిశంకర్ గౌడ్ ప్రభుత్వ డిమాండ్ చేశారు.

## నిజామాబాద్: 'పెన్షనర్ల సదస్సును విజయవంతం చేయండి'




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-పెన్షన్ చెల్లింపులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్లో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల నాయకులు తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఎంప్లాయిస్ స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ రామ్మోహన్ రావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నిజామాబాద్: ఉగ్రవాదంను కూకటివేళ్లతో తీసివేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో ఏరిపారేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కంజర భూమన్నలు ఆన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం సీపీఐ ఆఫీస్ లో జిల్లా కార్యవర్గ సమావేశం సీపీఐ కంజర భూమయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం జరిగిన మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో తీవ్రవాదాన్ని అణచివేయడం కోసం గడిచిన 11 సంవత్సరాలలో బీజెపీ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో రోహింగ్యాలను తిరిగి పంపించడం కోసం ముమ్మర ప్రయత్నం చేసిందన్నారు.

## నిజామాబాద్: సీపీఐ గ్రామ, మండల సభలు విజయవంతం చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-సీపీఐ గ్రామ, మండల మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర నాయకులు కంజర భూమన్న అన్నారు. నిజామాబాద్ లోని సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం సీపీఐ కార్యాలయంలో శనివారం కంజర భూమయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన 16 నెలల కాలంలో రూ. 1, 58, 000 కోట్లు అప్పులు తెచ్చి గత ప్రభుత్వం చేసినటువంటి అప్పుల వడ్డీల కోసం రూ.1,52, 000 కోట్లను వడ్డీలను చెల్లిస్తూ హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## నిజామాబాద్: లూపస్ దినోత్సవం సందర్భంగా 2కే రన్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 10 (నిజం చెపుతాం):-లూపస్ దినోత్సవంలో భాగంగా నిజామాబాద్ ప్రజలకు అవగాహన ల్పించేందుకు శనివారం 2కే రన్ నిర్వహించారు. ఐఎంఏ నిజామాబాద్, రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ లూపస్ దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలో ర్యాలీ చేపట్టారు. నగరంలోని హనుమాన్ జంక్షన్ నుంచి రుమటాలజీ, ఆర్థరైటిస్ సెంటర్ వరకు ఐఎంఏ ఆధ్వర్యంలో అవగహన ర్యాలీ నిర్వహించారు.

# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**- సబ్ స్టేషన్ శంకుస్థాపనలో బట్టి విక్రమార్క !**
**- రాష్ట్రాన్ని అప్పులు ఊపులో నెట్టిన కేసీఆర్.. పొంగలేటి**
**- నాణ్యత మైన విద్యుత్తు కోసం 40 కోట్లు మంజూరి.... జారే**
**- ఏజెన్సీ ప్రాంతానికి కష్టజీవి జారే ! ఎంపీ రామ్ సహాయ్**
**- అశ్వరావుపేట భారీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపనలు**

అశ్వరావుపేట మే 10(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని శనివారం స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ నందు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఎంపీ రామ్ సహాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమం ముందుగా ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించి తదుపరి సభా వేదికపై జ్యోతిని వెలిగించి సమావేశాన్ని కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎన్నో అభివృద్ధికి దిశగా తీసుకెళ్లడం జరుగుతుందని అందులో భాగంగా సన్న బియ్యం, బోనస్సు తోపాటు ఉద్యోగాలు వంటి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని ఇటువంటి వాటిని కొందరు వారవలేక అపనిందలు వేస్తున్నారని ఇది సభం కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8.19 కోట్ల రూపాయల మేరకు అప్పులు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పాయింట్ 500 కోట్ల మేరకు జమ చేయడం జరిగిందని మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగు లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అశ్వరావుపేట నియోజకవర్గం 3.500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇవ్వడం జరిగిందని వాటిని అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అనేక ఉద్యోగాలతో పాటు నిరుద్యోగస్తులకు రాజవ వికాస్ పథకాన్ని మంజూరు చేయడం జరిగిందని ఇటువంటి పథకానికి 9 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని అలాగే కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను ఎన్నడూ ఆపలేదని సన్న బియ్యం ప్రభుత్వం ఇస్తుందని దీనికి గాను 9 లక్షల కుటుంబాలు లభ్యం చేకూరుతుందని 13 కోట్ల రూపాయలు ప్రతిపాదన చేయడం జరిగిందని ఇందిరమధ్యల వికాస్ పథకానికి 12 వేల కోట్ల రూపాయలతో సోలార్ సిస్టం కోసం ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగిందని మహాబాద్ జిల్లాలోని అచ్చంపేటలో చెంచుల కుటుంబాలలో నుండి ఇటువంటి పథకాన్ని ఈ నెల 18వ తారీఖున విజయవంతంగా ప్రారంభించడం జరుగుతుందని ఇటువంటి మంచి పథకాలు కేసీఆర్ కుటుంబం వారు లాగా నిందలు వేస్తుందని అలాగే ఆరోగ్యశ్రీ పథకంలో గత ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల మాత్రమే మంజూరు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల రూపాయల వరకు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి ఆసరాగా నిలిచిందని ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సులు సౌకర్యాలు కల్పించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు జిల్లా కలెక్టర్ జితేత్ వి పటేల్ అదనపు కలెక్టర్ ఎస్పీ రోహిత్ ఐటిడిఈ రాహుల్ సిఎండి వరుణ్ రెడ్డి తో పాటు వివిధ రకాల శాఖల జిల్లా అధికారులు నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు




# ఆపరేషన్ సిందూర్‌లో హతమైన టాప్ ఫైవ్ టెర్రరిస్టులు వీరే!

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పలువురు కీలక ఉగ్రవాదులు హతమయ్యారని భారత సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో మరణించిన ఐదుగురు టాప్ టెర్రరిస్టుల వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. వీరిలో జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన ఇద్దరు బావమరుదులు కూడా ఉన్నారు.మే 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే తొయిబా, జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థల స్థావరాలపై భారత దళాలు మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ 'ఆపరేషన్ సిందూర్'లో మొత్తం తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయగా, సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఆంగ్ల మీడియాలో మృతి చెందిన కీలక టెర్రరిస్టుల జాబితా ప్రచురితమైంది.

# పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**- పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ..**
**- పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**
**- పోలీస్టేషన్ పరిసరాలు, రికార్డులు,సిబ్బంది పనితీరుపై తనిఖీ**
**- పోలీస్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయాలని ఆదేశం.**
**- రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే10 (నిజం చెపుతాం)వేసవిలో పిల్లలకు సెలవులు ఉండటంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు ఇదే అదునుగా దొంగలు చేతివాటం చూపిస్తారు ఊళ్ళకు వెళ్లేవారు ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శనివారం రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై వాటి ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ ఆరికట్టాలను సూచించారు. పోలీస్టేషన్ లో నమోదైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ తప్పకుండా నవీకరిస్తూ ఉండాలని, ఎటువంటి పెండెన్సీ లేకుండా రికార్డుల నిర్వహణ చేయాలనే సూచించారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి బాధితుల పట్ల వ్యవహరించే తీరును, ఫిర్యాదులను పరిష్కరించే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మమేకమై సత్సంబంధాలను మెరుగుపరుచుకుంటూ,ఎలాంటి రిమార్కులు లేకుండా, ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ సమాచార సేకరణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టుల సంక్షేమమే ఐజెయు లక్ష్యం..

**- తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై అద్భుత ఫలితాలు**
**- జర్నలిస్టుల కుటుంబాలకు 22 కోట్ల సహాయం**
**- టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి నిరంతర కృషి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 10 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్రంలోని అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుంది. దాదాపు 67 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సుదీర్ఘకాలం జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కులను డిమాండ్లను సాధించుకోవడంలో ముందంజలో ఉంది తెలంగాణ రాష్ట్రంలో విడతలవారీగా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి మంజూరు చేసిన 42 వేల కోట్ల రూపాయలకు బ్యాంకుల నుంచి వస్తున్న వడ్డీని జర్నలిస్టుల కుటుంబాలకు ఖర్చు చేయడం విశేషం ఫిక్స్ డిపాజిట్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమ నిధి వడ్డీ డబ్బులను దాదాపు ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలను వివిధ కారణాల చేత విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టు కుటుంబాలు వివిధ ప్రమాదాలతో గాయపడ్డ కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడమే కాక మరణించిన జర్నలిస్టు కుటుంబంలో భార్యకు నెలకు ?3,000 పెన్షన్ ఐదు సంవత్సరాలపాటు చెల్లిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ట్యూషన్ ఫీజు కింద ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) అంతిమ లక్ష్యంగా పనిచేయడం జర్నలిస్టు కుటుంబాలలో వెలుగులు నింపుతుంది తెలంగాణ టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాసత్‌అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు బాధ్యతగా భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపడంలో ఆయన కృషి పలువురు జర్నలిస్టులు అభినందిస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యలు మరుగున పడిపోయాయని ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాసత్‌ఆలీ.తో పాటు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పలు జర్నలిస్టు సమస్యలపై చర్చించారు. అంతే కదా రాష్ట్రంలో దాదాపు 38 మంది జర్నలిస్టు కుటుంబాలు ఇటీవల వివిధ కారణాల చేత మరణించడం కొంతమంది జర్నలిస్టులుఅనారోగ్యాలకు గురైన కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేయించడంలో టియుడబ్ల్యూజే యూనియన్ పాత్ర కీలకం ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయం గడిచినా కూడా జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకపోవడం హర్షించదగ్గ విషయం రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇప్పటివరకు ఇవ్వకపోవడం గతంలో ఉన్న కార్డులను రెన్యువల్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా అర్హులైన జర్నలిస్టు కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకపోవడం జరిగింది. తెలంగాణ ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై మంత్రికి వినతి పత్రాన్ని కూడా ఇచ్చారు. నేటి సమాజంలో జర్నలిస్టుల వృత్తి అత్యంత కీలకమైనప్పటికీ గత ప్రభుత్వాల అసమర్థత వల్ల జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రాణాలను లెక్కచేయకుండా తమ వృత్తి ధర్మాన్ని న్యాయంగా జీతభత్యాలు లేకుండా నిర్వర్తిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు పత్రికల ద్వారా టీవీ ప్రసారాల ద్వారా తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం ముఖ్యంగా గ్రామీణ మండల కేంద్రాలలో నియోజకవర్గాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆటుపోటులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి జర్నలిస్టుల ను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) ఈ రాష్ట్రంలో ఏకైక జర్నలిస్ట్ యూనియన్ గా పేరు పొందుతుంది. ఎంతోమంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తూ తమ జీవితాలను తమ వృత్తికి అంకితం చేస్తున్న జర్నలిస్టుల పట్ల మానవత దృక్పథంతో ఆదుకోవడంలో జర్నలిస్టు సంఘం (ఐ జేయు) కే దక్కింది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటివరకు 12 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడు కృషి పట్టుదల తో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవడం విశేషం. దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులకు అరికట్టేందుకు నిరోధక హై పవర్ కమిటీ తో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ . వెజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైమాక్షిక కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా అమలవుతున్నాయి. అందువల్లనే తెలంగాణ లో జర్నలిస్టుల సంక్షేమం బేష్ గా ఉందని చెప్పవచ్చు. హైదరాబాదులో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఐజెయు అధ్యక్షులు విరాసత్ అలీ. ప్రధాన కార్యదర్శి కె .రామ్ నారాయణ .రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్. శ్రీకాంత్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు. తదితర జర్నలిస్ట్ బృందం కలిసి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనుక్షణం మీకోసం మేమున్నాం అంటూ తెలంగాణ ఐ జెయూ జర్నలిస్టు సంఘం జర్నలిస్టుల కష్టాలలో నష్టాలను తెలుసుకొని పరిష్కరించడంలో తమకంటూ చాటిలేరని ముందుకు సాగడం గర్వించదగ్గ విషయం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో జర్నలిస్టుల కోసం టి యు డబ్ల్యూ (జే ఐ యు) కృషి చేయాలని తెలంగాణలోని జర్నలిస్టు లోకం కోరుకుంటుంది.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యకు ఘన సన్మానం




చౌటుప్పల్,మే10 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్ గా ఎన్నికైన ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని,వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ సభ్యులకు మాదిగ దండోరా,ఎమ్మార్పీఎస్ పక్షాన హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడ్డేటి యాదయ్య,బక్క శ్రీనాథ్,కొయ్యలగూడెం గ్రామ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మేడి యాదయ్య, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ నాయకులు తూర్పుంటి యాదయ్య,చింతల సాయిలు,లందగిరి భీమయ్య,మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్,మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం, ఎంఆర్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు దోనకొండ కృష్ణ,చెంచల శ్రీనివాస్,గ్యార సుధాకర్, ఊదరి యాదయ్య,బొడ్డు పరమేష్,ఊదరి నరేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్..

తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తుందని కూడా తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికే అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఎప్పట్లాగే విలేకరుల ముందుకు వచ్చారు. "పాకిస్థాన్ దిగి వచ్చింది. ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్యాహ్నం 3.30 గంటలకు భారత డీజీఎంవోతో చర్చలు జరిపారు. పూర్తిస్థాయిలో కాల్పులతోపాటు భూమ్మీద, ఆకాశంలోనూ, సముద్రంలోనూ సైనిక చర్యలను సాయంత్రం ఐదు గంటల నుంచి నిలిపివేయాలని ఇద్దరూ నిర్ణయించారు" అని ప్రకటించారు.ఈ ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని ఇరు వర్గాలకూ సూచించామని, డీజీఎంవోలు ఇద్దరి మధ్య ఈనెల 12వ తేదీన మళ్లీ చర్చలు జరుగుతాయని తెలిపారు. తొలుత, పాకిస్థాన్ డీజీఎంవో చొరవ చూపారని, మధ్యాహ్నం 3.35 గంటలకు ఆయనే ఫోన్ చేశారని, ఆ తర్వాత చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందని వివరించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ప్రకటించారు. "కాల్పులు, సైనిక చర్య నిలిపివేతకు భారత్, పాకిస్థాన్ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాని నిర్మూలనకు భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది" అని ప్రకటించారు. అయితే, కాల్పుల నిలిపివేతకు భారత్, పాక్ నేరుగానే కసరత్తు చేశాయని, అమెరికా మధ్యవర్తిత్వం తర్వాతే ప్రకటన వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. అన్ని రకాల రవాణాకు తమ గగనతలాన్ని తెరుస్తున్నట్లు ఆ తర్వాత పాకిస్థాన్ కూడా ప్రకటించింది. అన్ని విమానాశ్రయాల్లోనూ సాధారణ కార్యకలాపాలు అందుబాటులోకి వచ్చాయని పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రకటించింది.

### యథావిధిగానే సింధు జలాల నిలిపివేత....

కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ సింధు జలాల నిలిపివేత నిర్ణయం యథావిధిగానే కొనసాగుతుందని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. వీసా ఆంక్షలను కూడా ఉపసంహరించేది లేదని తేల్చి చెప్పాయి. ఎటువంటి షరతులూ లేకుండానే కాల్పుల విరమణకు అంగీకరించామని చెబుతూనే.. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకూ సింధు జల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని వివరించాయి. దీనికితోడు, భారతదేశంలో ఎక్కడైనా ఉగ్రవాద ఘటన జరిగితే.. దానిని తమ దేశంపై యుద్ధ చర్యగానే భావిస్తామని చెబుతూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్లు ఆ వర్గాలు వివరించాయి. అంతేనా.. మనం విధించే షరతుల ఆధారంగానే కాల్పుల విరమణ ఒప్పందం ఉండాలని ఎన్ఎసఏ అజిత్ డోభాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### 4 గంటల్లోనే..

ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి నాలుగు గంటలు కూడా కాకుండానే పాకిస్థాన్ సైన్యం దానిని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు జరిపింది. ఆర్ఎస్ పుర సెక్టార్లో జరిపిన కాల్పుల్లో బీఎసఎఫ్ ఎస్సై మహ్మద్ ఇంతియాజ్ వీర మరణం పొందారు. సరిహద్దు అవతలి నుంచి వచ్చిన గుళ్ల వర్షానికి మరో ఏడుగురు గాయపడ్డారని బీఎసఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. జమ్ము కశ్మీర్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో భారీగా పేలుళ్లు వినిపించాయి. సైరన్లు వినిపించాయి. చిమ్మ చీకట్లు అలముకున్నాయి. ప్రజల్లో ఎప్పట్లాగే భయాందోళనలు నెలకొన్నాయి. బారాముల్లా, బందిపోరా తదితర జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. "ఎక్కడా కాల్పుల విరమణ అమలు జరగడం లేదు. శ్రీనగర్ మధ్యలో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఇప్పుడే తెరుచుకున్నాయి. ఇంకెక్కడి కాల్పుల ఉల్లంఘన!? శ్రీనగర్ అంతటా భారీ పేలుళ్లు వినిస్తుంటే!?" అని ఎక్స్‌లో జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పోస్టు చేశారు. ఇక, జమ్ము కశ్మీరు వ్యాప్తంగా పెద్దఎత్తున డ్రోన్లు కూడా ఎగిరాయి. భారత బలగాలు వాటిని అడ్డుకుని కూల్చేశాయి. ఇక, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా లైట్లు ఆర్పేయాలని ప్రజలకు సూచించారు. అలాగే, ఉధంపూర్, బార్మర్, పఠాన్‌కోట్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లోనూ పేలుళ్లు వినిపించాయి. అక్కడ కూడా లైట్లు నిలిపివేయడంతో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అమృత్‌సర్‌లోని ఖాతా కంటోన్మెంట్ పరిధిలో దూసుకొచ్చిన డ్రోన్లను భారత సైన్యం కూల్చేసిందని, పాకిస్థాన్ యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించి పాకిస్థాన్ కాల్పులు జరుపుతోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

### ఉల్లంఘిస్తే.. ప్రతి చర్య తప్పదు: మిస్రీ

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గట్టి ప్రతి చర్య తప్పదని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఒప్పందం కుదిరిన తర్వాత కూడా కాల్పులు జరపడం, డ్రోన్లతో దాడి చేయడాన్ని ఖండించారు. ఈ అంశాన్ని 'చాలా చాలా సీరియస'గా తీసుకుంటామని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ.. ఆ తర్వాత ఉల్లంఘనలపై తీవ్రస్థాయిలో ఆందోళనల తర్వాత శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆయన మరోసారి విలేకరుల ముందుకు వచ్చారు. " కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు మళ్లీ మళ్లీ జరిగాయి. ఇటువంటి ఉల్లంఘనలకు తగిన, సరైన రీతిలో స్పందించే అధికారాలను భద్రతా బలగాలకు ఇచ్చాం. వీటిని చాలా సీరియస్‌గా తీసుకుంటాం. తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను కోరాం" అని మిస్రి తెలిపారు.

## శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుడు శబ్ధాలు: ఆర్మీ అధికారులు

జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ మరోసారి భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఈరోజు ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు పెద్ద పేలుడు శబ్దాలు వినిపించాయని, దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని పలు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు.శ్రీనగర్ విమానాశ్రయ పరిసరాల్లో ఈ పేలుళ్లు సంభవించాయి. పేలుళ్ల తీవ్రతకు సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. తక్షణమే స్పందించిన భద్రతా బలగాలు, పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి ప్రజలను అప్రమత్తం చేశాయి. బహిరంగ ప్రదేశాలు, బాల్కనీలలో ఉండకుండా ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు, అవంతిపురా సమీపంలో కూడా ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని ప్రఖ్యాత దాల్ సరస్సులో క్షిపణిని పోలిన ఓ వస్తువు పడి ఉన్నట్లు గుర్తించామని వారు వివరించారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్ విమానాశ్రయం, ఎయిర్ బేస్ లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేయగా, భారత్ సైన్యం ఆ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.ఈ వరుస పేలుళ్ల నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా శ్రీనగర్‌తో పాటు ఉత్తర, పశ్చిమ భారత్‌లోని మొత్తం 32 విమానాశ్రయాలను ఈ నెల 15వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

## సజావుగా ఛార్ ధామ్ యాత్ర....

అప్‌డేట్ అందింది. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్వయంగా తెరదించారు. ఛార్ ధామ్ యాత్ర సజావుగా సాగుతోందని చార్‌ధామ్ యాత్ర ఎటువంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని, యాత్రికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన స్పష్టం చేశారు.ఈ యాత్రా సీజన్‌లో ఇప్పటివరకు 4 లక్షలకు పైగా భక్తులు చార్‌ధామ్‌లను విజయవంతంగా దర్శించుకున్నారని సీఎం పుష్కర్ సింగ్ ధామి వెల్లడించారు. యాత్ర సజావుగా సాగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, శ్రీ కేదార్‌నాథ్ ధామ్‌కు హెలికాప్టర్ సేవలు కూడా పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయని, ఇవి నిరంతరాయంగా నడుస్తున్నాయని తెలిపారు.యాత్రకు సంబంధించి ఎలాంటి వదంతులను నమ్మవద్దని ముఖ్యమంత్రి భక్తులకు విజ్ఞప్తి చేశారు. యాత్రికుల ప్రయాణ అనుభవాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. భక్తుల భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ధామి అన్నారు.యాత్రకు సంబంధించిన ఏదైనా సమాచారం లేదా సహాయం అవసరమైతే, భక్తులు 1364 లేదా 0135-1364 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సూచించారు. ప్రభుత్వం అందించే అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని ఆయన కోరారు.

# హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం...

డ్రోన్లు, బాణసంచాపై నిషేధంఈ మేరకు సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్లు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.శంషాబాద్ పరిసరాల్లో డ్రోన్లపై నిషేధం,,,శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 10 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, గాలిలో ఎగిరే ఇతర వస్తువుల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ప్రకటించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని, జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. విమానాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జంట నగరాల్లో బాణసంచాపై ఆంక్షలుహైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకించి బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చరాదని ఆయన ఆదేశించారు.బాణసంచా పేలుళ్ల వల్ల వచ్చే ఆకస్మిక పెద్ద శబ్దాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందని, కొన్నిసార్లు ఇలాంటి శబ్దాలను ఉగ్రవాద కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పౌరులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి బాణసంచా కాల్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా హెచ్చరించారు.

## ఉగ్రవాదంపై రాజీలేని వైఖరి కొనసాగుతుందన్న భారత్

అయితే, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా సరే... పాకిస్థాన్ ను మాత్రం నమ్మొద్దని పలువరు భారత రాజకీయనేతలు అభిప్రాయపడ్డారు. పాక్ ను ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు.సిద్ధరామయ్య (కర్ణాటక ముఖ్యమంత్రి): కాల్పుల విరమణను స్వాగతిస్తూనే, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "భారత్, పాకిస్థాన్ రెండూ అంగీకరిస్తే మంచిదే. అయితే, మనం అప్రమత్తంగా ఉండాలి... కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై దృష్టి సారించాలి" అని అన్నారు.భగవంత్ మాన్ (పంజాబ్ ముఖ్యమంత్రి): కాల్పుల విరమణను స్వాగతిస్తూ, నిఘా అవసరాన్ని నొక్కిచెప్పారు. "కాల్పుల విరమణ ప్రకటించడం శుభవార్త, కానీ పంజాబ్ అప్రమత్తంగా ఉంటుంది. మా అంతర్జాతీయ సరిహద్దులో యాంటీ-డ్రోన్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తాం" అని చండీగఢ్‌లో విలేకరుల సమావేశంలో ప్రకటించారు.శశి థరూర్ (కాంగ్రెస్ ఎంపీ): కాల్పుల విరమణ అత్యవసరమైనదని, ఆలస్యంగా జరిగిందని అభివర్ణించారు. "శాంతి అత్యవసరం... నాకు చాలా సంతోషంగా ఉంది. భారత్ ఎప్పుడూ దీర్ఘకాలిక యుద్ధాన్ని కోరుకోలేదు. ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పడానికే భారత్ యుద్ధం చేసింది, ఆ గుణపాఠం చెప్పబడింది" అని అన్నారు.కపిల్ సిబల్ (రాజ్యసభ ఎంపీ): కాల్పుల విరమణను స్వాగతిస్తూ, ఇది పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల నిర్మూలనకు దారితీయాలని నొక్కిచెప్పారు. "కాల్పుల విరమణను నేను స్వాగతిస్తున్నాను, ఇరుపక్షాలను అభినందిస్తున్నాను. ఇప్పుడు యుద్ధంతో సంబంధం లేని అమాయకుల ప్రాణనష్టం చూడము... వారు (పాకిస్థాన్) దీనిని ఆపి, ఈ ఉగ్రవాద శిబిరాలను తొలగించి, అవి ఈ దేశంలో ఉగ్రవాదానికి కేంద్రాలుగా మారకుండా చూడాలి. అది కొనసాగినంత కాలం, ఈ సంఘర్షణ కొనసాగుతుంది, తాత్కాలిక కాల్పుల విరమణ ఎప్పటికీ శాశ్వతం కాదు" అని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో 138 విమానాల రద్దు

గురువారం రాత్రి పాకిస్థాన్ సుమారు 300 నుంచి 400 టర్కీ తయారీ డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. శుక్రవారం నాడు పాకిస్థాన్, భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పలు క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. జమ్మూలోని ఆర్ఎస్ పురా, అర్నియా, సాంబా, హీరానగర్‌తో పాటు రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు, ముఖ్యంగా ఎస్-400 క్షిపణి వ్యవస్థ, ఈ దాడులను సమర్థవంతంగా అడ్డుకుని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించాయి.మరోవైపు, పాక్ దాడులకు ప్రతిగా భారత సాయుధ బలగాలు పాకిస్థాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి ప్రతీకార దాడులు నిర్వహించాయి. లాహోర్‌లోని పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలు, వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగినట్లు సమాచారం.

# మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ దూరం.. కారణమిదే!

**- మిస్ వరల్డ్ పోటీలపై భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్**

**- ఈ నేపథ్యంలో పోటీల ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం**

**- గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం**



భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

## మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానెళ్లు విస్తృతంగా కవరేజీ ఇస్తున్నాయి. అయితే, పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది.కేవలం మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్ గార్డ్స్ విభాగాలు అడ్వైజరీ జారీ చేశాయి. "ఇలా తరచుగా ఈ శబ్దాలు వినియోగించడం ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయి. దీంతో వాస్తవంగా అత్యవసర సమయాల్లో వీటిని మోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉంది" అని ప్రభుత్వం తెలిపింది.

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ భారీ సహాయం... తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక సహాయం ప్రకటించడం గమనార్హం. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో, పాకిస్థాన్‌కు నిధులు ఇవ్వరాదని భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, ఈ నిర్ణయం వెలువడటం చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే, ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (ఈఎఫ్ఎఫ్) కింద పాకిస్థాన్‌కు 1 బిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు రూ.8,540 కోట్లు) రుణం మంజూరు చేసేందుకు ఐఎంఎఫ్ కార్యనిర్వాహక మండలి ఆమోదం తెలిపింది. ఈ పరిణామంపై భారత రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.